www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 12 సెప్టెంబర్ 2023 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

మైదుకూరులో పుట్టా సుధాకర్‌యాదవ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

'చమర్తి'ని బలవంతంగా వాహనంలోకి ఎక్కిస్తున్న పోలీసులు

ప్రొద్దుటూరులో అస్వస్థతకు గురైన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

కడప పోలీస్‌స్టేషన్‌లో మహిళా నాయకులు

రోడ్డుపై టైర్లు కాల్చుతున్న టిడిపి శ్రేణులు

పీలేరు : ప్రయాణీకులు లేక ఖాళీగా ఉన్న బస్సు

ఉమ్మడి జిల్లాల్లో టిడిపి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. టిడిపి అధినేత చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో అరెస్టు, రిమాండ్ పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష టిడిపి రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. పోలీసులు టిడిపి నేతల హౌస్ అరెస్టులు, నిర్బంధాలు, వాగ్వివాదాలు, తోపులాటల మధ్య బంద్ సాగిపోయింది. కడప, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం బంద్‌ను విఫలం చేయడానికి ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నప్పటికీ టిడిపి శ్రేణుల కార్యకలాపాల ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఫలితంగా జిల్లాల్లో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల మూసివేత దగ్గర నుంచి ప్రజల రాకపోకలు, వారి కార్యకలాపాలు పరిమితంగా సాగిపోవడం స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వం బంద్‌పై ఉక్కుపాదం మోపినప్పటికీ విజయవంతం కావడం గమనార్హం.

- ధర్నాలు, రాస్తారోకో, టైర్ల కాల్చివేతలు
- టిడిపి నేతల హౌస్ అరెస్టు
- నేతలు, పోలీసులకు వాగ్వివాదం
- అడుగడుగునా పోలీస్ మార్క్ నిర్బంధం
- ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు మూసివేత
- నిఘా నీడన వ్యాపార కార్యకలాపాలు
- పరిమితంగా ఆర్‌టిసి రాకపోకలు

బంద్ విజయవంతం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/యంత్రాంగం

టిడిపి శ్రేణులు పెద్దఎత్తున రోడ్డుపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు, టైర్ల కాల్చి వేతలు, టిడిపి నేతలతో పోలీసుల వాగ్వా దాలు, నేతల తీవ్ర అస్వస్తతల నేపథ్యంలో బంద్ జయప్రదంగా ముగిసింది. పులివెందుల, కమ లాపురం టిడిపి ఇన్‌ఛార్జులైన 2లో

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

- కడప జిల్లా నూతన ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ 2లో

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిపిఎం నాయకులు 4లో

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈనెల తొమ్మిదో తేదీ నంద్యాలలో తెల్లవారుజామున 3: 15 నిమిషాలకు మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన పద్ధతి అప్రజాస్వామికంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పాతబస్టాండ్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కక్ష సాధింపు రాజకీయాలకు వేదికగా మారుతుందని విమర్శించారు. ఏ వ్యక్తి నైనా పోలీసులు కస్టడీలోకి తీసుకునేటప్పుడు రిమాండ్ రిపోర్టు, ఎఫ్ఐఆర్ కాపీలు ముద్దాయిగా ఆరోపణ 2లో

చంద్రబాబు అరెస్టు..

(మొదటి పేజీ తరువాయి) ఎదుర్కొనే వారికి ఇవ్వాలని తెలిపారు. 24 గంటలు ఆలస్యంగా ఇచ్చినట్లు పత్రికల్లో వచ్చాయని, ఇది సిఆర్‌పిసి ప్రొసీడింగ్స్‌కు భిన్నమైందన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతృత్వ చర్యలకు దారితీస్తుందని తెలిపారు. 2016 - 17 లో స్కిల్ డెవలప్మెంట్ అవినీతిపై, 2021లో ఎఫ్ఐఆర్ సిఐడి ఫైల్ చేసినప్పుడు చంద్రబాబు నాయుడుని ఎందుకు అక్యూజుడ్‌గా చూపించలేదని, దానివల్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, రాజకీయ కక్ష సాధింపుగా ఈ అరెస్టును చూడాల్సి వస్తుందని చెప్పారు. అవినీతికి ఎవరు పాల్పడ్డా నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి సిబిఐను, రాష్ట్రంలో వైసిపి సిఐడిని వాడుకుని ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నాయని, ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్యలని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.రామమోహన్, బి.మనోహర్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సిద్ధార్థ్ కౌశల్

శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి
నూతన ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి - కడప అర్బన్

నూతన ఎస్‌పిగా సిద్ధార్థ్ కౌశల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జిల్లాలో పని చేయడం చాలెంజ్‌గా తీసుకుంటానని తెలిపారు. శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సంఘ వ్యతిరేక శక్తులను ఉపేక్షించమని హెచ్చరించారు. మహిళల భద్రతపై నిఘా పెంచుతామని పేర్కొన్నారు. గంజాయి, ఎర్రచందన స్మగ్ల ర్లపై ఉక్కువ పాదం మోపుతామని స్పష్టం చేశారు. అనంతరం ఆయన కలెక్టరేట్‌కు వెళ్లి కలెక్టర్ విజయ్ రామరాజును మర్యాద పూర్వకంగా కలిశారు.

నర్సింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి నర్సింగ్ కోర్సులలో ప్రవేశానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిహెచ్ డబ్ల్యూ/ఎఎన్ఎం కోర్సులో చేరదలచిన అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూపులోనైనా ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. కోర్సు కాలవ్యవధి రెండేళ్లని పేర్కొన్నారు. 2022, డిసెంబర్ 31 నాటికి 17 సంవత్సరాలు పూర్తి, 30 సంవత్సరాలు లోపు ఉండాలని తెలిపారు. ఎసి, ఎస్‌టి, బిసిలకు 5 సంవత్సరాలు వయసులో సడలింపు ఉందని పేర్కొన్నారు. కోర్సులు చేరిన విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, వైద్యం లభిస్తుందని తెలిపారు. రూ.500 స్టైఫండ్ ఇస్తారని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు రిమ్స్ క్యాంపస్‌లోని నర్సింగ్ కళాశాలలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు రూ.50 డిడి జతచేయాలని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు మినహాయింపు ఉందని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులతోపాటు, ఫీజును ఈ నెల 30లోపు చెల్లించాలని తెలిపారు. . అక్టోబర్ 15 ఎంపిక జాబితా ప్రచురణ ఉంటుందని తెలిపారు. 21న తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. వివరాలకు 9290814424లో సంప్రదించాలని తెలిపారు.

రేపు ఉత్సవ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు అయ్యే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ శాఖ, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ఉత్సవ కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని నియమ నిబంధనలు తెలియజేస్తామని తెలిపారు.

బంద్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి) మాజీ ఎమ్మెల్సీలు బి.టెక్ రవి, పుత్తా నరసింహారెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు.. ప్రొద్దుటూరు, బద్వేల్ టిడిపి నేతలపై నిర్బంధాన్ని ప్రయోగించింది. ప్రొద్దుటూరు సీనియర్ టిడిపి నాయకులు వరదరాజులరెడ్డితో పోలీసుల వాగ్వివాదాలు, తోపులాట మధ్య తీవ్ర అస్వస్తతకు గురికావడం, ఆస్పత్రికి తరలించడం, బద్వేల్‌లో యువ నాయకుడు రితేష్‌రెడ్డితో పోలీసుల వాగ్వావాదం మధ్య ఉద్రిక్తభరిత వాతావరణం నెలకొంది. కడప నియోజకవర్గ టిడిపి నేతలు అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్‌లను ఆర్టీసీ రాకపోకలను నిలువరించే ప్రయత్నంలో పోలీసులు అరెస్టు చేశారు. ప్రొద్దుటూరులో కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీన్ కుమార్‌రెడ్డి సహా రాజంపేట, రాయచోటి ప్రాంతాల్లో టిడిపి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కడప, రాజంపేట, రైల్వేకోడూరు, బద్వేల్, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి నియోజకవర్గాల పరిధిలోని ఆయా మండలాల్లో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, టైర్ల కాల్చివేత ఘటనల నేపథ్యంలో టిడిపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పోలీసుల నిఘా నీడన పరిమితంగా ఆర్టీసీ, వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ కార్యకలాపాలు సాగిపోవడం గమనార్హం. ఏదేమైనా టిడిపి తలపెట్టిన బంద్ ప్రభావం ప్రజలపై గణనీయమైన ప్రభావాన్ని చూపించిందని చెప్పవచ్చనడంలో సందేహం లేదని చెప్పవచ్చు.

కడప అర్బన్ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కడపలో ఆ పార్టీ శ్రేణులు బంద్ నిర్వాహించాయి. బంద్‌ను పోలీసులు భగ్నం చేస్తూ నాయకులను అరెస్టు చేశారు. టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఆర్.మాధవి, నగర మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీత, పార్వతి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, నాయకులు సుబ్బరాయుడు, పీరయ్య, గుర్రప్ప, శ్రీను, రామప్రసాద్, జియావుద్దీన్, భరత్, జిలానీబాష, శివారెడ్డి, ఎం.పి.సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. **సింహాద్రిపురం :** టిడపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాయకులు బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. సోమవారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని స్థానిక పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఉదయాన్నే పోలీసులు సింహాద్రిపురంలోని బీటెక్ రవి స్వగృహానికి వెళ్లి బయటికి వెళ్లకుండా గృహ నిర్బంధం చేశారు. **ముద్దనూరు :** స్థానిక పాత బస్టాండ్ కూడలి నుంచి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ చేశారు. మండల కేంద్రంలోని వ్యాపార దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూయించారు. బస్సులను అడ్డుకున్నారు. **వేంపల్లె :** బంద్ చేసేందుకు సిద్ధమైన టిడిపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దుకాణదారులు స్వచ్ఛంధంగా దుకాణాలు మూసివేశారు. దీంతో సిఐ గొవిందు రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్ తన సిబ్బందితో టిడిపి నాయకులైన మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, పివి రమణ, మహమ్మద్ ఇనాయతుల్లా, డొక్క రమేష్, వేమా నారాయణ, మల్లికార్జునతో పాటు పలువురిని అదుపులో తీసుకొని వాహనంలో పోలీసు స్టేషన్ తరలించారు. **మైదుకూరు (చాపాడు) :** మైదుకూరులో టిడిపి ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ ప్రభావం ఏమాత్రం కనిపించలేదు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు ప్రొద్దుటూరు రోడ్డు నుంచి నిరసన తెలియజేస్తూ దుకాణాలు మూయిస్తూ నాలగు రోడ్ల కూడలికి చేరుకున్నారు. అంతలోనే సిఐ చలపతి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది చుట్టుముట్టి అరెస్ట్ చేశారు. టిడిపి నాయకులను స్టేషన్ కు తరలించారు. దీంతో దుకాణాలు పూర్తి గా తెరుచుకున్నాయి. **పులివెందుల రూరల్ :** చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ పులివెందులలో టిడిపి నాయకులు సోమవారం బంద్ నిర్వహించారు. పులివెందుల టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, మహబూబ్ బాషా తదితరుల ఆధ్వర్యంలో ఆర్‌టిసిగ్యారేజ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేప ట్టారు. ఆర్టీసీ బస్సులను డిపో నుంచి బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ హుస్సేన్, సత్యనారాయణ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్):** మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజురెడ్డి ఆధ్వర్యంలో శివాలయం సెంటర్లో బంద్ చేపట్టారు. పోలీసులు రంగప్రవేశం చేసి 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టిడిపి నాయకులు పోలీసుల మధ్య వాగ్వాదం తోపులాట చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అనంతరం హుటాహుటిన పట్టణం గాంధీ రోడ్డులో ఉన్న కెవిఆర్ ఆస్పత్రికి తరలించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జి .వి ప్రవీణ్ కుమా ర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సి.ఎం సురేష్ నాయుడు, ముక్తియర్, నల్లబోతుల నాగరాజును అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలి ంచారు. **వల్లూరు :** మండల పరిధిలోని మాజిరెడ్డిపల్లిలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డిని పలీసులు అరెస్టుచేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో వల్లూరు, కమలాపురంలో శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిలుపునిచ్చారు. వల్లూరులో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డిని , టిడిపి నాయకులను కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **జమ్మలమడుగు రూరల్ :** పట్టణంలో బంద్ పాక్షికంగా జరిగింది. బంద్ కేవలం పాఠశాలలు, కళాశాలలకు, కొన్ని దుకాణాలకే పరిమితం అయింది. సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు జమ్మలమడుగు పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బ రామిరెడ్డి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.

పీలేరులో డిపోలకే పరిమితమైన బస్సులు

కడపలో బంద్‌ను పర్యవేక్షిస్తున్న నాయకులు

సింహాద్రిపురం, వల్లూరులలో బి.టెక్ రవిని, పుత్తానరసింహారెడ్డిని గృహనిర్బంధం చేసిన పోలీసులు

ఉదయం నుంచే ఆర్టీసీ బస్టాండ్, ప్రతి వీధిలో తన కార్యకర్తలతో భూపేష్ తిరిగి బంద్ కు సహకరించాలని కోరారు. ఆమేరకు కొంతమంది స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో.. కడప పార్లమెంట్ అధ్యక్షుడు గొరిగెనూరు సుధీర్ రెడ్డి కడప జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. **ఒంటిమిట్ట :** మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు బంద్‌ను నిర్వహించేందుకు రోడ్డుపైకి రాగానే సిఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ మధుసూదన్ రావు వారిని అదుపులోకి తీసుకొని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలీసుల కస్టడిలో ఉంచారు మూడు గంటలు అనంతరం వారిని పోలీసు వారు విడుదల చేశారు అరెస్ట్ అయిన వారిలో పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, నియోజవర్గం స్థాయి నాయకులు వెంకటరమణ, అడ్వకేట్ రామదాసు, రమణ, ఈశ్వరయ్య, మండల ఉపాధ్యక్షులు మౌలాలి కిరణ్‌స్వామి, ఆంజనేయులురెడ్డి, రాంప్రసాద్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు **ఎర్రగుంట్ల :** పట్టణంలో టిడిపి నాయకులు ఉదయాన్నే రోడ్లపై చేరి బంద్‌లో భాగంగా దుకాణాలను మూసివేయించారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు కూడా బందులో భాగంగా సెలవు ప్రకటించాయి.

పీలేరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ చేపట్టిన బంద్ సందర్భంగా నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచారు. బంద్‌ను నిర్వీర్యం చేసేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఆర్‌టిసి అధికారులు పోలీసుల సూచనల మేరకు అవసరం, అవకాశాలను బట్టి బస్సులను నడుపుతున్నారు. బస్సులు ఖాళీగానే వెళ్లాయి. టిడిపి నాయకులు నిరసన చేస్తుండగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఫైరోజ్, నగరిమడుగు సుభాష్, మిట్టమీద శివ, రెడ్డిముని, రహంతుల్లా, సోనీ బాషా, కొత్తపల్లి హేమంత్, సందీప్, నాగేంద్ర, ఫైరోజ్ 2, ఖాదర్, శ్రీకాంత్, అబీద్ అలీ, శ్రీనివాసులు ఉన్నారు. **రాజంపేట అర్బన్ :** పట్టణంలో అవాంఛనీయ ఘటనలు లేకుండా బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రయివేటు పాఠశాలలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను టిడిపి నేతలు మూసి వేయించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు వర్గీయులు జాతీయ రహదారిలో నిరసన తెలుపుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఆర్.ఎస్.రోడ్డులో ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించి నినాదాలు చేయడంతో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. జగన్మోహన్‌రాజుతో పాటు మరికొందరు నాయకులను అదుపులోకి తీసుకొని పట్టణ స్టేషన్‌కు తరలించారు. **న్యాయవాదుల నిరసన :** బార్ అసోసియేషన్ వద్ద రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కృష్ణకుమార్, వెలగచర్ల వెంకట సుబ్బయ్య, కందుల వెంకట రమణ, మన్నేరు వెంకట సుబ్బయ్య, జల్లి నారాయణ, బసినేని రమేష్, కత్తి సుబ్బారాయుడు, వెంకటేశ్వర్లు, రెడ్డి శివ, మల్లికార్జున, నాగేశ్వర్, కోటేశ్వర, మోహన్, యు.వి.రమణ, నాగేంద్ర, గిరీష్ కుమార్, సూర్య ప్రకాష్, కోటేశ్వర్ రావు, అక్షయ్ కుమార్, రాజా రెడ్డి, టి.సూర్య చైతన్య, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. **రామపురం :** పలువురు టిడిపి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రవికుమార్‌రెడ్డి, అయోధ్యపురం ప్రతాపరెడ్డిలను అరెస్టు చేశారు. **కలకడ:** మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేశారు. మండల కేంద్రమైన కలకడలోని మైనార్టీ కలకడ బాధ్యులు ఎల్లమంద జీలాని బాషను హౌస్ అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. **రైల్వేకోడూరు :** పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద నుంచి ఆ పార్టీ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు, ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, వామపక్ష నాయకులు చేపట్టిన ర్యాలీ నిర్వహించి టోల్గేట్ సెంటర్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేశారు ర్యాలీని పోలీసులు బలవంతంగా అడ్డుకొని వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు ర్యాలీలో టిడిపి నాయకులు వెంకటేశ్వరరాజు, చంద్ర, అనిత దీప్తి, కస్తూరి కోటేశ్వరరావు, జయప్రకాష్, కొమ్మ శివ, నీలకంఠయ్య, పోకలమని, మధుసూదన్, మౌలా, చంద్రరాజు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్‌లో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో రోడ్డు మీద బైటయించి నిరసన తెలిపి బంద్‌కు మద్దతు ఇచ్చారు. జనసేన నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. **రాయచోటి :** టిటిడి మాజీ బోర్డు మెంబర్ సుగువాసి ప్రసాద్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ బాషా, మండల అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పోలీసుల హౌస్ అరెస్టు చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి ఆధ్వర్యంలో బంగ్లా సర్కిల్ వద్ద నిరసన తెలుపుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. **చిట్వేలి:** పట్టణంలోని టిడిపి మండలం అధ్యక్షులు కెకె.చౌదరి, గుత్తి నరసింహ, మాదాసు నరసింహ, కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా నిర్వహించారు. వ్యాపార సంస్థలు, ప్రైవేటు విద్యా సంస్థలు బంద్‌కు మద్దతుగా మూసివేశారు. కార్యక్రమంలో కాకర్ల సుబ్బరాయుడు, ఏదోటి రాజశేఖర్, న్యాయవాది బాలాజీ, బాలకృష్ణ యాదవ్, శివ ప్రసాద్ రాజు, జయ ప్రకాష్,నాగరాజు, తమ్మిశెట్టి శ్రీనివాసులు, వెంకటేష్ రాజు, నాగయ్య యాదవ్, రాయపు చంద్రమౌళి, యానాది రాజు, అనంత యాదవ్ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ చెంద్రయుడు , దిలీప్ రాజు , సిద్దక వెంకట్రామిరెడ్డి, బడుగు వాసుదేవుడు, రవి రెడ్డి, మన్సూర్, వీరబల్లి వెంకటరమణ, తెదేపా నాయకులు అన్వర్ పాల్గొన్నారు.

మైదుకూరులో వైసిపి కార్యాలయం ప్రారంభం

చాపాడు : మైదుకూరులో ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ భవనాన్ని సోమవారం ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సిఎం అంజాద్‌బాష ప్రారంభించారు. అలాగే నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించారు. 6వ వార్డులో దర్గాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయన్నారు. వైద్య సేవలలో సమూల మార్పులు వచ్చాయన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వసతులు సమకూర్చామని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇన్ని సంవత్సరాలపాటు ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయల ఆస్తులను సంపాదించారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో అన్ని ఆధారాలతోనే చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. ఈ స్కాంలో చంద్రబాబుకు శిక్ష పడడం తప్పదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, పార్టీ అధ్యక్షులు, గృహసారథులు కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాణ్యమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డ్వామా, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పీడీలు యదుభూషన్‌రెడ్డి, ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మీ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటరావు, డిఎంహెచ్ఒ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఆర్‌ర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వీరన్న,వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి - వేంపల్లె

పాపాఘ్ని నది తీరాన ఎద్దుల కొండపై ఉన్న వృషభాచలేశ్వరస్వామికి అన్నమయ్య జిల్లా వాసులు రూ.4 లక్షలు విలువైన వెండి కిరీటాన్ని బహూకరించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం మట్లితొగటపల్లె గ్రామానికి చెందిన పల్లా వెంకటరమణమ్మ, శ్రీరాములు, హరిబాబు ఈ వెండికిరీటాన్ని ఆలయకమిటీ ఛైర్మన్ కుర్రాకుల వెంకటేసు, అర్చకుడు హరిప్రవీణ్‌కు అందజేశారు. ఆలయ అధికారులు దాసిరెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

అమర వీరుల త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి - ముద్దనూరు

అటవీ సంపద సంరక్షణకై విధి నిర్వహణలో స్మగ్లర్ల చేతిలో క్రూర మృగాళ్ల దాడిలో అశువులు బాసి అమరులైన అటవీశాఖ యోధుల త్యాగాలు మరువలేనివని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్ కుమార్ యాదవ్ అన్నారు. అటవీ అమరవీరుల జాతీయ సంస్కరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ముద్దనూరు ఎఫ్ఆర్ఒ ఆధ్వర్యంలో డిఆర్ఒ చంద్ర శేఖర్‌రావు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అటవీశాఖ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి మీదుగా ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌బిఒలు రత్నరాజు, సుబ్బారాయుడు, రజనీ, పద్మ నాభయ్య, బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక సబ్ డివిజనల్ అటవీ అధికారి కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని డిఎఫ్ఒ సబ్ ఎన్.వి దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అడవులు, వన్యప్రాణుల పరిరక్షణ విధులలో ప్రాణాలు అర్పించిన అటవీ అమర వీరులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు డిఆర్ఒ రవిచంద్ర, ప్రొద్దుటూరు రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఐగా చిరంజీవి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

బాధ్యతలు చేపడుతున్న చిరంజీవి

పోరుమామిళ్ళ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గతంలో పనిచేసిన సురేష్‌రెడ్డి విఆర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలులో సిఐగా విధులు నిర్వహిస్తున్న చిరంజీవి ఇక్కడికి వచ్చారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతలపై దృష్టి సారిస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఎవరూ పాల్పడరాదని పేర్కొన్నారు. ప్రజలకు తమకు సహకరించాలని చెప్పారు. అనంతరం ఆయనకు పలువురు పోలీసులు అభినందనలు తెలియజేశారు.

కాంగ్రెస్ టికెట్ కోసం మైనార్టీల ప్రయత్నం

ప్రజాశక్తి - వేంపల్లె

రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కడప అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు మైనార్టీలు ప్రయత్నాలు చేస్తున్నారు. సోమవారం వేంపల్లెలో ఉన్న పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డిని కడపకు చెందిన మైనార్టీ నేతలు నజీర్ అహమ్మద్, గోల్డ్ మర్చెంట్, సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ కలిసి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు మైనార్టీలకు సీటు కేటాయించాలని కోరారు. బిజెపికి వైసిపి, జనసేన, టిడిపి కీలు బొమ్మలుగా మారాయని తెలిపారు. వాటికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని తులసిరెడ్డికి వారు చెప్పారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ముస్లిం మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని కోరారు. అన్ని విషయాలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తులసిరెడ్డి మైనార్టీ నాయకులకు హామీ ఇచ్చారు.

ఇ-క్రాప్ తప్పక చేయించాలి

చాపాడు : రైతులు సాగు చేసిన ప్రతి ఎకరాను ఇ-క్రాప్‌లో నమోదు చేయించాలని వ్యవసాయ పర్యవేక్షకులు రమణారెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎన్. ఓబాయపల్లెలో ఇ-క్రాప్ నమోదును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ సీజన్ లో సాగు కాస్త తగ్గిందన్నారు. చాపాడు మండల పరిధిలో 1400 ఎకరాలలో పంటలు సాగయాయని వీటిని పూర్తిగా ఇ-క్రాప్‌లో నమోదు చేశారని తెలిపారు. రైతులు సాగు చేసిన పంటలను వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం చాపాడులోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల నిల్వ, ధరల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మ్యాగీ, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ పి.రవి శేఖర్, డాక్టర్ రామచంద్రను సన్మానిస్తున్న నాయకులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పురుషుల కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ పి. రవి శేఖర్, డాక్టర్ బి.రామచంద్ర రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా సోమవారం జిసిటిఎ ప్రాథమిక సభ్యులు, మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీంబాష ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా జిసిటిఎ ప్రెసిడెంట్ శశికాంత్ రెడ్డి, మహిళా కార్యదర్శి విజయలక్ష్మి, రామకృష్ణ, రమేష్, రామకృష్ణ, సావిత్రి, అనిత, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. కళాశాలలో పనిచేసినటువంటి ఇద్దరు అధ్యాపకులు కూడా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నిక కావడం పట్ల ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ సంతోషాన్ని తెలియజేశారు.

క్రీడా సామగ్రి వితరణ

ఎర్రగుంట్ల : ప్రభుత్వం నిర్వహించబోయే 'ఆడదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు అవసరమైన క్రీడా వస్తువులను 'మన ఊరి కోసం టీం', 'మల్లు ఫౌండేషన్' ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యువకుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే క్రమంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వానికి తమ వంతు సహకారంగా క్రీడా వస్తువులను అందించినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులను అడిగిన వెంటనే క్రీడాకారుల కోసం రూ. 15 వేలు విలువ చేసే వస్తువులను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మన ఊరి కోసం టీం సభ్యులు మాట్లాడుతూ ఎర్రగుంట్ల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మన ఊరి కోసం టీం సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, ప్రశాంత్, షాహిద్, తులసిరెడ్డి, శివకుమార్, అనిల్‌రెడ్డి, వెంకటేష్, దస్తగిరి, శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, డిపిఒ వినోద్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ వైఖరి శోచనీయం

కడప : చట్టం తన పని తాను చేసుకోబోతుందని, చంద్రబాబు అరెస్టుపై పవన్ కల్యాణ్, మందకృష్ణ మాదిగ అనుసరిస్తున్న వైఖరి శోచనీయమని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి అన్నారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి ఇచ్చిన బంద్‌కు వారు మద్దతు పలకడం చాలా సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు దేశ సేవ చేసి ఉంటే అరెస్టు చేస్తే తప్పు పట్టాలని, 347 కోట్ల అప్పనంగా దోచుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువకులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే ఏనాడైనా శిక్ష అనుభవించాల్సిందే అన్నారు.

అంతర పంటలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - చాపాడు

ఉద్యానవన పంటలలో అంతర పంటలను సాగు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని వెదురూరులో చీనీ, జామ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ పంటలు దిగుబడి రావడానికి ఎక్కువ సమయం పడుతుందన్నారు. తద్వారా రైతులకు ఆర్థిక సమస్య తలెత్తుతుందని చెప్పారు. అంతర పంటలైన వేరుశనగ, మినుము ,పెసర, రాగి తదితర పంటలను సాగు చేపట్టడం ఉపయోగం ఉంటుందన్నారు. అనంతరం ఆర్బికేలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాధికారి మ్యాగీ, విఎఎ, రైతులు పాల్గొన్నారు.

అంతర పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిపిఎం నాయకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రామాపురం మండలంలోని యర్రంగివాండ్లపల్లి దళిత వాడలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట తాగునీటి సమస్యతో బాధపడుతున్న దళితులతో కలసి శాశ్వతంగా మంచినీటికి పరిష్కారం చూపాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 దళిత కుటుంబాల్లో దాదాప 200 జనాభా ఉన్నారని తెలిపారు. వీరు తాగునీటి కోసం ఉన్న బోరులో నీరు లేదన్నారు. చుట్టుపక్కల ఉన్న రైతుల బోరుబావుల వద్ద దూర ప్రాంతాల నుండి నీటినితెచ్చుకుని జీవించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. నీటి సమస్యతో పిల్లలను సమయానికి వంట వండి క్యారేజ్ ఇవ్వలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్నానానికి, పశువులు తాగడానికి కూడా కష్టంగా ఉందని తెలిపారు. బట్టలు ఉతకాలంటే ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. రోడ్లు, మరుగుదొడ్లు, వీధి లైట్లు లేవన్నారు. సామాజిక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న యర్రంగివాండ్లపల్లి దళితుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కారక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ గిరీషకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అంజి, సుధాకర్, దేవేంద్ర, వసంత, లక్ష్మిదేవమ్మ శివాజిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించండి : కలెక్టర్

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్య నారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని పేర్కొన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ నెల 8న గాలివీడు మండల కేంద్రములో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీలను శుక్రవారం లోగా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టరు ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు దరఖాస్తులను స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు దుర్మార్గం : ఎంఆర్‌పిఎస్

రాయచోటి : రిలేదీక్షలు చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి కెఎన్‌ఆర్ రాజు అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె.విశ్వనాథ మాదిగ సూచనల మేరకు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. కెలెక్టరేట్ కార్యాలయం ముందు 3వ రోజు ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 18 తేది నుండి 22 తేది వరకు జరుగు సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగ ఉపకలాలకు విద్యా ఉద్యోగ రంగాల్లో సంపూర్ణతమైన న్యాయం చేసే దిశగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కలిగించే దిశగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వివరణ ఇచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ ఎంపీలు ద్వారా కచ్చితంగా మాదిగలకు మాదిగఉప కులాలకు న్యాయం చేసే దిశగా బిజెపిపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, రమణ, నాగరాజ, విహెచ్‌పిఎస్ నాయకులు భాస్కర, ఎమ్మార్పీఎస్ నాయకులు చరణ్, కత్తిరమణ, ముద్దల రమేష్, రమణ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** చంద్రబాబు నాయుడు అరెస్టును మహాజన సోషలిస్ట్ పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి దుమ్ము చిన్నా మాదిగ ఖండించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం కాకుండా ముఖ్యమంత్రి తనసొంత రాజ్యాంగంతో పరిపాలన చేస్తున్నట్టు ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అర్ధరాత్రి పోలీస్ వ్యవస్థ ద్వారా చుట్టి ముట్టి ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేకున్నా, గవర్నర్ అనుమతి తీసుకోకుండా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఎంఆర్పిఎస్ తీవ్రంగా ఖండిస్తోందని, రాజకీయ నాయకులు వ్యక్తిగత కక్షసాధింపు ధోరణితో కాకుండా రాజకీయ సిద్ధాంతాలకు అనుగుణంగా ఎదుర్కోవాలి కానీ ఇటువంటి వ్యక్తిగత కక్షసాధింపు ధోరణి మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు సంబంధించిన వ్యక్తులు ఎంతటి దారుణాలకు పాల్పడినా వారిని కాపాడుకుంటూ, ప్రశ్నించిన వారిని వ్యక్తిగత కక్షసాధింపుతో అణచివేయడం సరికాదన్నారు. ఏ ప్రభుత్వాలయినా ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన చేయాలి గాని,ప్రజా వ్యతిరేక విధానాలతో,కక్షసాధింపు ధోరణితో ఉంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. **మదనపల్లె అర్బన్:** వైసిపి, బిజెపి సంయుక్త రాజకీయ కుట్రే ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని బిఎస్‌పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ అన్నారు. సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులో భాగంగా చేసిన అరెస్టును బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ఖండిస్తున్నామన్నారు. ఈ అరెస్టు పూర్తిగా ఒక రాజకీయ కుట్రలో భాగంగా కక్ష సాధింపు చర్యగానే ఉందని బహుజన్ సమాజ్ పార్టీనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా భావిస్తున్నారని తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తనపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించి నానా గగ్గోలు చేసినటువంటి వ్యక్తి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత తాను చేస్తున్నది ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని కొత్త సాంప్రదాయాలకు తెర తీసాడని గతంలో తమిళనాడు, బీహార్ లాంటి రాష్ట్రాలలో చూసినటువంటి రాజకీయ కక్ష సాధింపు సాంప్రదాయాన్ని జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నాడని, ఈ కక్ష సాధింపు ధోరణులు ప్రజలకు గాని రాష్ట్రానికి గాని మంచిది కాదని తెలియజేశారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సహదేవ రమణ బాలాజీ గంగాధర్ శీను మహేష్ లక్ష్మీపతి ప్రసాద్ అరుణ్ శివ అనిల్ ప్రశాంత్ పెద్దోడు కన్నయ్య హరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

పకడ్బందీగా ఆరోగ్య సురక్ష నిర్వహించాలి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని, మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై మెడికల్ ఆఫీసర్‌లు ఎంపిడిఒలు, తహశీల్దార్లతో కలెక్టర్ గిరీష వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 15వ తేదీ నుంచి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు పంపిణీ చేయాలన్నారు. 16వ తేదీ నుంచి ఏఎన్ఎంలు, సిహెచ్వోలు ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని వైద్య శిబిరాలకు పంపించాలన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. వైద్యులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ క్యాంపు నందు ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులో పాల్గొనడం జరుగుతుందన్నారు. వైద్యులు రోగులను ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసేటప్పుడు పేషెంట్ యొక్క వివరాలు ఆరోగ్యశ్రీ యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే, సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి భాగస్వామ్యం చేయాలన్నారు. క్యాంపు నిర్వహించే గ్రామాలలో ఒక రోజు ముందే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జగనన్న విద్యా దీవెన, జగనన్న తోడు కార్యక్రమాలకు సంబంధించి 100 శాతం ఇకెవైసి పూర్తి చేయాలన్నారు. ఇకెవైసి పూర్తి చేయకపోతే తర్వాత వాళ్లు ఆ పదకానికి అనర్హులవుతారన్నారు. కావునా సంబంధిత అధికారులందరూ ఈ కేవైసీ తప్పక చేయించాలన్నారు.తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రజల నుంచి వచ్చిన క్లెమ్స్ అండ్ ఆబ్జెక్షన్ ఒక్కటి కూడా పెండెన్సీ లేకుండా ఆల్ ఫామ్స్ క్లియర్ చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోండి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా ఎపిసి ఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ బేస్డ్ న్యాచురల్ ఫామింగ్) ఆధ్వర్యంలో పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్ప త్తులను సద్వినియోగం చేసుకోవా లని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతోందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి చాలా మంచివని, అటువంటి ఉత్పత్తులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం స్పందన రోజున స్టాల్ పెట్టడం జరుగుతుందని, దాదాపు 18 రకాల నుండి 25 రకాల ఉత్పత్తులు 2, క్వింటాళ్ళ నుండి 3, క్వింటాళ్ళ వరకు అమ్మకం జరుగుతోందని వ్యవసాయ శాఖ అధికారులు జాయింట్ కలెక్టర్‌కు తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ మరాజు, ఎపిసిఎన్ఎఫ్ రైతులు, అడిషనల్ డిపిఎం యశోదమ్మ, మార్కెటింగ్ టిఎంఎన్ఎఫ్ఎ పవన్, మార్కెటింగ్ ఎంటి.పద్మావతి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న జెసి

స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

రాయచోటి టౌన్: రాయచోటిలో వైద్య సౌకర్యాలు పెంపొందుచుండడం హర్షణీయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలో డాక్టర్ చింతల నీహారిక నూతనంగా ఏర్పాటైన రేయ స్కాన్ సెంటర్ ప్రారంభంలో మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ప్రముఖ వైద్యులు డాక్టర్ బయారెడ్డి, డాక్టర్ సంగమ్మ, డాక్టర్ నారాయణరెడ్డిలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు అధికంగా ఉన్న ప్రాంతం కాబట్టి తక్కువ ధరలుతో సేవలు అందించాలని కోరారు. నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలును పొందాలని వారు యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పవన్ కుమార్ రెడ్డి, విఆర్.విద్యా సంస్థల అధినేత వి.ఆర్.రెడ్డి, కౌన్సిలర్లు ఆసీఫ్ అలీఖాన్, సాదిక్ అలీ, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

విఆర్ఒ మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వీరబల్లి విఆర్ఒ ఆంజనేయులు నాయుడు మృతి పట్ల ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సంబేపల్లె మండలం ఎస్.సోమవరం గ్రామం నల్లగుట్టపల్లెలో ఆంజనేయులు నాయుడు భౌతిక కాయాన్ని సోమవారం అయన సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంభ సభ్యులును ఓదార్చారు. అయనతో పాటు వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకట రమణ నాయుడు,మాజీ సర్పంచ్ బట్టా ప్రభాకర్ నాయుడు, మాజీ ఎంపిటిసి సుధాకర్ నాయుడు, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు, కోలా ఆంజనేయులు నాయుడు నివాళులర్పించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని జెండామాను వీధిలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే అధికారులు , నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లాలని ఉద్దేశంతోనే గడప గడప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, కౌన్సిలర్లు సలీమా, ఖాదర్ బాష, కోడి రమణ, పార్నపల్లి కిషోర్, మస్తానవల్లి, రవి, బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్, నూరుల్లా, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీల నాగేంద్రప్రసాద్, యర్రగుడి పల్లి కృష్ణమూర్తి, కో - ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, సచివాలయ కన్వీనర్ చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బాబయ్య, కోళ్ల భాస్కర, సిద్దయ్య, సోఫాల వీర, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు తీసుకున్న బొడ్డేపల్లె కృష్ణారావు సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ గిరీషను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌పిని కలెక్టర్ అభినందించారు. ఆనంతరం వారు ఇరువురు జిల్లాకు సంబంధించి పలు అంశాలపై కొద్దిసేపు ముచ్చటించారు.

కలెక్టర్ గిరీషకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్‌పి కృష్ణారావు

దాతలను సన్మానిస్తున్న వైద్యులు

గర్భిణులు తప్పక పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. 78 మంది గర్భిణులకు పరీక్షలు చేశారు. ప్రతి గర్భిణీ ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, ఇతర పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు చేపించుకోవాలని తెలియజేశారు. రక్తహీనతతో ఉంటే కడుపులో ఎదుగుతున్న బిడ్డకు తగినంత రక్తాన్ని ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీంతో బిడ్డ పుట్టినప్పుడు తక్కువ బరువుతో ఉండడం, రక్తహీనతకు గురి అవుతుందని, రక్తహీనత ఉంటే కడుపులోని పిండం సరిగా పెరగకపోవడం, ప్రసవ సమయంలో రక్తస్రావం వంటి సమస్యలు కలుగవచ్చన్నారు. కడుపులో పెరుగుతున్న బిడ్డకు కావాలసిన రక్తాన్ని సంపూర్ణంగా తల్లి ద్వారానే అందుతుందన్నారు. ప్రతి గర్భిణీ తప్పకుండ ఐరన్ పోలిక్ మాత్రలు వేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలకు హజరైన మహిళలకు పల్లవోలు గ్రామానికి చెందిన ప్రభాకర్, కుమారి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు శివాణి, కావ్య మాధురి, ఓబులేసు, సిహెచ్ఒ మహదేవ్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్ సరస్వతి, ఎఫ్ పిఎస్ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, సిహెచ్ఒలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్‌సి వర్గీకరణపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 22 వరకు 5 రోజులపాటు నిర్వహించే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని చెప్పారు. చిన్నయ్య మాదిగ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్‌సి వర్గీకరణ చేస్తామని చెప్పి తొమ్మిదేళ్ల గడిచినా వర్గీకరణ చేపట్టకపోవడం దారుణమన్నారు. జిల్లా నాయకులు సుబ్బగాళ్ళ నరసింహులు మాట్లాడుతూ ఇప్పటికైనా పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదించాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు గట్టిగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై. చంద్రకుమార్, జమ్మలమడుగు మండల అధ్యక్షులు రవికుమార్, మైలవరం మండల అధ్యక్షులు నాగన్న, నాగరాజు, బొంతల ఓబులేసు, చిన్న ఓబులేసు, పెద్దముడియం మండలం అధ్యక్షులు బి.జె. సుబ్బరాయుడు, ఉపాధ్యక్షుడు చంద్రుడు, కార్యదర్శి జి. సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య, మల్లేష్, పెద్ద పసుపుల పెద్ద మారెన్న, మల్లయ్య, ఆంజనేయులు, పెద్దకొమర్ల సుబ్బరాయుడు పాల్గొన్నారు. దీక్షకు దళిత నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య సంఘీభావం తెలిపారు.

పేరు మార్పు

కడప జిల్లా, కడప టౌన్, ఎర్రముక్కపల్లి, ద్వారకానగర్‌లోని సి-05-079లో నివాసం ఉంటున్న మల్లెం ఉజ్వల, D/o మల్లెం జి.ఆర్.యన్. ప్రతాప్ అనే ఈ పేరును మల్లెం వాణి ఉజ్వల పురంధేశ్వరి దేవిగా మార్చబడినది.

సెల్ - 9849846627, 9346382358, 9182284728.

ఎఎన్ఎంలు పనిచేసే ప్రాంతంలో నివాసముండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

ఎఎన్ఎంలు వారు పనిచేస్తున్న ప్రాంతంలో తప్పక నివాసం ఉండాలని కలెక్టర్ గిరీష వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30 వదిన రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వాలంటీర్లు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఎఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి హెల్త్ క్యాంపులకు సంబంధించిన వివరాలు వారికి తెలియజేయాలన్నారు జిల్లాలో పిహెచ్‌సిల వారీగా ఎఎన్ఎంలు ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడ నివాసం ఉండాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక జీఓ జారీ చేయడం జరిగిందని ఇకనుంచి తప్పకుండా ఏఎన్ఎంలు పనిచేసే చోటే నివాసం ఉండేటట్లు చూడాలని డీఎంహెచ్ఒకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా లోని ప్రతి పిహెచ్‌సిలో నెలకు 5 డెలివరీలు తప్పక జరిగేటట్లు చూడాలన్నారు. పిహెచ్‌సి డెలివరీలు జరిగేందుకు అన్ని వసతులు ఉన్నాయని సీరియస్ డెలివరీ కేసులు మినహా మిగతా నార్మల్ డెలివరీలు ఆయా పిహెచ్‌సిల్లో జరిగేటట్లు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు తెలిపారు. జిల్లాలో 10 నుంచి 19 సంవత్సరాల బాలికలకు రక్తహీనత పరీక్షల నిర్వహించి అనీమియ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీశ

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నాయకులకు సమస్యను వివరిస్తున్న ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి-పీలేరు

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని పీలేరు ఆర్టీసీ బస్టాండ్ మాషాఅల్లా ఆటో యూనియన్ నాయకులు ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథ్ రెడ్డిలను కలిసి విన్నవించుకున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులైన మునీర్, యూనియన్ అధ్యక్షులు చాంద్ బాష (చాను) సోమవారం వారిని కలిసి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పీలేరు ఆర్‌టిసి బస్టాండు ఆవరణంలోకి ఆటోలు ప్రవేశించి ప్రయాణికులను ఎక్కించుకు పోతున్నారని, ఫలితంగా ఆర్టీసీ బస్టాండ్ పై ఆధారపడి ఉంటున్న మాషాఅల్లా ఆటో స్టాండ్ డ్రైవర్లకు బాడుగలులేక వారి కుటుంబాల్ని పోషించలేక ఇబ్బంది పడుతున్నారన్న ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విషయమై డిపో మేనేజర్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదంటూ తమ సమస్యను వివరించారు. ఆటోలు బస్టాండ్ ఆవరణం లోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకునేలా చేయాలని అభ్యర్థించారు. అందుకు హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ తప్పక తగిన చర్యలు తీసుకునేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మహబూబ్ బాష, మస్తాన్, బాబ్జి, జాకీర్, గుండ్లూరు మల్లి, రాజు, శివయ్య, లాలు, అక్బర్ బేగ్, అన్వర్ పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వర్షాభావ పరిస్థితుల్లో వేరుశనగకు బదులుగా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని ఆర్‌బికె చైర్మన్ నీళ్లభాస్కర్ అన్నారు. సోమవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ ఉలవల కోసం రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ ఫోను తీసుకొని రైతుభరోసా కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు సబ్సిడీపై క్వింటాలు ఉలవలను రూ.2,160కు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వాణిశ్రీ, ఎఒ హేమలత, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ వైసిపి బిసి సెల్ కార్యదర్శి రాయుడు, ఆర్‌బికే సిబ్బంది కదిరమ్మ, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న ఆర్‌బికె చైర్మన్ నీళ్లభాస్కర్

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కడప జిల్లా కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి-కడప

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష ద్వారా మరిన్ని వైద్య సేవలు అందించనుందని కలెక్టర్ వి.విజయ్‌రామరాజు తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్‌హాల్లో కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి అన్ని రెవిన్యూ డివిజన్ అధికారులతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం, విద్య, మహిళా శిశు అభివృద్ధి శాఖలలో పురోగతిపై జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30న ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని మండలాల్లోని సచివాలయాల స్థాయి నుండి నిర్వహించాలన్నారు. అందుకు సంబంధించిన యాప్‌ను వాలంటీర్లు డౌన్లోడ్ చేసుకుని కార్యక్రమానికి ముందే ఇంటింటికి వెళ్లి వైద్య సేవలపై సర్వే చేయించాలన్నారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యలను గుర్తించి మెడికల్ క్యాంపు నిర్వహించే ప్రాంతానికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐసిడిఎస్, అంగన్వాడీ పిల్లలకు, బాలింతరాలకు, గర్భిణులకు, పాఠశాల, కాలేజీ విద్యార్థులకు, ఈ శిబిరాల ప్రాముఖ్యం తెలియచెప్పాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను విజయవంతం చేయాలని తెలిపారు. సమావేశానికి మున్సిపల్ కమిషనర్లు నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కో-కన్వీనర్‌గా ఎంఆర్.నాయక్

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎంఆర్.నాయక్

ఎస్‌వి విశ్వవిద్యాలయంలో ఈనెల 9,10న నిర్వహించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కన్వెన్షన్‌లో రాష్ట్ర విశ్వవిద్యాలయాల కో-కన్వీనర్‌గా ఎం.ఆర్.నాయక్ ను శ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.నాయక్ మాట్లాడుతూ యూని వర్సిటీలో ఉన్న సమస్యల కోర్సుల విలీనాన్ని ఆపాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అధ్యాపక పోస్టుల భర్తీలో రేషనలైజేషన్ విధా నాన్ని రద్దు చేయాలని తెలిపారు. యూని వర్సిటీ అభివృద్ధికై కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఎపి పీజీ సెట్, ఏపీ ఆర్ సెట్ రద్దు చేసి పాత పద్ధతు లోని పీజీ, పిహెచ్‌డి అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. పిహెచ్‌డి విద్యా ర్థులకు నెలకు రూ.10 వేలు ఫెలోషిప్ ఇవ్వాలని పేర్కొన్నారు. అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని చెప్పారు. యూని వర్సిటీలో రాజకీయ జోక్యం తగ్గించి స్వయం ప్రతిపత్తిని కాపాడాలని కోరారు. ఎనిమిది సెంట్రల్ విశ్వవిద్యాలయ సొంత భవనాలు నిర్మించాలని చెప్పారు. వైఎస్ఆర్ ఫైన్‌ఆర్ట్స్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. విద్యాప్రమాణాలు పెరిగేలా పోరాటం చేస్తానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల విద్యా ర్థులను ఏకం చేయడానికి యూనివర్శిటీ ల కన్వీనింగ్ కమిటీ ని నియమించినట్టు చెప్పారు. జిల్లా కమిటి, వైవియు కమిటీలు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇన్‌స్టంట్ పరీక్షలు ఈనెల 12 నుంచి వైవి యూలోని ఎపిజె అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయంలో ప్రారంభమవుతాయని వైవి యూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఐదవ సెమిస్టర్‌లో అన్ని పేపర్లు, ఒకటి నుంచి నాలుగవ సెమిస్టర్ వరకు ఒక్కో పేపర్ తప్పిన విద్యార్థులను పరీక్ష లకు అనుమతిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా ర్థులు హాల్ టికెట్స్, కళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డుతో హాజరు కావాలన్నారు.

13 నుంచి ఫీజులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి - కడప

కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, విద్యార్థులు ఈనెల 13 నుంచి ఫీజులు చెల్లించవచ్చునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని 2020 బ్యాచ్ విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో 2015, 2016, 2017, 2018, 2019 విద్యా సంవత్సరాల్లో తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులకు, ఆ పరీక్షల్లో పాస్ కాకుండా మిగిలిపోయిన సబ్జెక్టులకు సప్లమెంటరీ కోసం చిట్ట చివరి అవకాశంగా మరో అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులు ఫీజులు చలానా ద్వారా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం పరీక్షల విభాగంలో సంప్రదించవచ్చునని తెలిపారు.

రేపటి నుంచి సబ్సిడీ ఉలవలు పంపిణీ

ప్రజాశక్తి-రామాపురం

మండలానికి 80 శాతం సబ్సిడీతో 425 క్వింటాళ్ల ఉలవలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. వీటిని ఖరీఫ్ 2023 సంవత్సరానికి గాను వర్షాభావ పరిస్థితుల వలన పంటలు సాగు చేయని రైతులకు 80 శాతం సబ్సిడీతో సోమవారం నుంచి మండలములోని అన్ని రైతు భరోసా కేంద్రంలో రైతులు వెళ్ళి ఉలవలను రైతులు తీసుకోవచ్చని తెలిపారు. పది కేజీల ఉలవల పూర్తి ధర రూ.1080లకు గాను సబ్సిడీ రూ.864లు పోను రూ.216 చెల్లిస్తే సరిపోతుందన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు తంబళ్లపల్లి ఎస్‌టి గిరిజన బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి సుదర్శన్‌నాయక్ ఎంపికయ్యాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన శనివారం తిరుపతి బాలాజీ కాలనీలోని ఎస్‌వి యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ మైదానంలో జిల్లాస్థాయి బాల, బాలికల వాలీబాల్ జట్టు ఎంపిక జరిగింది. ఈ సెలక్షన్‌లో ఎస్‌టి గురుకుల పాఠశాల విద్యార్థి సుదర్శన్ నాయక్ ఉత్తమప్రతిభ కనపరచి ఉమ్మడి చిత్తూరు జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల పిఇటి దేశ్ ముక్ పేర్కొన్నారు. ఎంఇఒ త్యాగరాజు, నాగసుబ్బారాయుడు, వార్డెన్ కన్నప్ప, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

నేటి నుంచి పాఠశాలల క్రీడా పోటీలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల ఎంపికను మంగళ, బుధవారాలలో ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాలలోపు గల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. వాలీబాల్, త్రోబాల్, ఖో-ఖో, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, యోగ, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నియోజకవర్గం స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒ రెడ్డిశేఖర్, భీమేశ్వరరావు, మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్, పీడీ తాజ్‌బాషాలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : ఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్‌పి కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యన్రకమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో 36 మంది ఫిర్యాదిదారులు తమ తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఎస్‌పి ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్, టెలి కాన్ఫరెన్స్ లో వారి సమస్యలును అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులును ఆదేశించారు.

పల్లెబాటతో ప్రజలకు లబ్ధి : వైసిపి

పల్లెబాట కార్యక్రమంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ప్రభుత్వం చేపట్టిన పల్లెబాట కార్యక్రమంలో ప్రజలకు లబ్ది చేకూరుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డిలు తెలిపారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పరస్తోపు గ్రామపంచాయతీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి చూసి మరోమారు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సరోజమ్మ, కరీం, రామ్మూర్తి, శ్రీనివాసులు, కోటిరెడ్డి, శివారెడ్డి, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎపిఒ అంజనప్ప పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-వీరబల్లి

మండల పరిధిలోని మట్లి గ్రామ పంచాయతీ యల్లంపల్లిలో నెలకొన్న నీటి సమస్యను సర్పంచ్ సోమారపు నాగార్జునచారి సొంత నిధులు వెచ్చించి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రెండు చేతి బోర్లు చెడిపోయి మరమ్మతులకు నోచుకోలేదన్నారు. స్థానిక ప్రజలు తాగునీటి కష్టాలను తన దృష్టికి తీసుక రావడంతో తక్షణమే స్పందించి సొంత నిధులతో బోర్లకు మరమ్మతులు చేయించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్ని తాగునీటి సమస్యను పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా చేయడమే తమ లక్ష్య మన్నారు. కార్యక్రమంలో ధర్మయ్య, పులగూర కేశవులు, పులగూర రమణయ్య, బుజ్జి పాల్గొన్నారు.

బోరుకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ నాగార్జునచారి

ఘనంగా ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కెవిపల్లి : ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కేకు తినిపిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

మండలంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో సోమవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను జడ్‌పిటిసి గజ్జల శృతి, సీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి హజరై నాయకులు, కార్యకర్తల మధ్య కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పీలేరు నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎం.వెంకటరమణారెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎల్లయ్య, సీనియర్ నాయకులు సికె. ఎర్రమ్మరెడ్డి, రవీంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ సైపుల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలకడ:** ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ఆధ్వర్యంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మది నవేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయ కులు మస్తాన్ అహ్మద్, కరీముల్లాబాషా, సుల్తానీ బాషా, జిలానీ బాషా, షావత్‌అలీఖాన్, భాస్కర, కుమార్‌రెడ్డి, ఉదయ భాస్కర పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండలంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు వేర్వేరుగా ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా వర్గంలోని ఆర్.ఐ.రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలను నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి పాల్గొన్నారు. **కలికిరి:** ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరిం చుకుని మైనార్టీ జెఎసి అధ్యక్షుడు ఎం.ఐ.హనీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి ఎన్‌టిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేశారు. **బి.కొత్తకోట :** ఎంపీ జన్మదిన వేడుకలను పురస్కరిం చుకొని స్థానిక జ్యోతి చౌక్ వద్ద నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. **సుండుపల్లి:** మండల కన్వీనర్ యర్రప ్రెడ్డి ఆనంద్‌రెడ్డి స్వగృహంలో రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్ అజంతారాణి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో రామకృష్ణారెడ్డి మండల వైస్ ఎంపిపి కదిరి రెడ్డమ్మ, పాల్గొన్నారు. **చిట్వేలి :** మండల కేంద్రమైన చిట్వేలిలో వైసిపి నాయకులు ఎల్.వి.మోహన్‌రెడ్డి, చౌడవరం భాస్కర్‌రెడ్డి ఎంపిపి టంగుటూరిచంద్ర ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలను నిర్వమించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుబ్బరాయుడు, బండారు గుండయ్య, కిష్టయ్య యాదవ్, మదన్ మోహన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మధు పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో హజరత్ జమాలుల్ల బాషా దర్గాలో మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ భాష, వైస్ చైర్మన్ ఫయాజురెహ్మాన్, మైనార్టీ నేతలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మన్సిపల్ కౌన్సిలర్ అన్నా సలీం, సుగవాసి శ్యాం, గువ్వల బుజ్జి బాబు, కొత్తపల్లి ఇంతియాజ్, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు దేవేంద్ర కుమార్, అజ్మతుల్లా, మూసా, నూర్ భాషా సంఘం అధ్యక్షులు అజంతుల్లా, బేపారి జబీబల్లా, అసద్ ఖాన్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ఆస్పత్రిలో రక్త దాన శిబిరం నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీముల్లా ఆధ్వర్యంలో పట్టణంలో ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎ.కరిముల్లా, కౌన్సిలర్ షేక్ షబానాలు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యక్తిత్వం యువతకు ఆదర్శమని ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు చింతల శివానందరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి అన్నారు. వాల్మీకిపురం పంచాయతీ కార్యాలయం, చింతపర్తి పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిథున్ రెడ్డి చిన్న వయసులోనే రెండు పర్యాయాలు ఎంపిగా ఎన్నికై, దేశంలోని అత్యున్నత ప్రజా వేదిక అయిన పార్లమెంట్‌లో ప్యానల్ స్పీకర్ గానూ, వైసీపీ ఫ్లోర్ లీడర్ గాను సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ పేద వర్గాల వారికి మిథున్ రెడ్డి వెన్నుదన్నుగా సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసిపి బలోపేతం చేసేందుకు అహర్నిశం శ్రమిస్తున్నట్లు తెలిపారుకార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, ఆర్‌బికే నీళ్ల భాస్కర, నాయకులు మహబూబ్ బాషా, రవి, రఘు, చికెన్ మస్తాన్, సైఫుల్లా, షాహిద్, రమేష్, వేణు, సాధిక్, రహంతుల్లా, అహమద్ బేగ్, కృష్ణారెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహమ్మద్

'సాఫ్ట్ స్కిల్ వర్క్‌షాప్'పై శిక్షణ

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక ఎస్‌డబ్ల్యూఆర్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో సోమవారం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ తరపున నాంది పౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్ వర్క్‌షాప్‌ను మాస్టర్ ట్రైనీగా విచ్చేసిన ఎస్. మహమ్మద్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.అంజలీదేవి తెలిపారు. కేవలం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు మాత్రమే ఈ అవకాశముందని, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు వివిధ రకాల వ్యాపార సంస్థలలో హెచ్‌ఆర్‌గా ఎలా రానించగలరో తెలుసుకోవచ్చున్నారు. ఇంటర్వ్యూ ఎలా చేయాలి, కమ్యూనికేషన్ స్కిల్ ఎలా పెపొందించుకోవాలో నేర్చు కోగలరన్నారు. ఈ అవకా శాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మన కళాశాలకు ఈ అవకాశన్ని ఎస్‌వి యూనివర్సిటీ ఇంటర్న్‌షిప్ నోడల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి ప్రసాద్ కల్పించారని అన్నారు. కార్య క్రమంలో ఇంటర్న్ షిప్ కో-ఆర్డినేటర్, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టర్‌ఎస్. గులాబ్ జాన్, స్వర్ణలత, శైలజ, లిఖిత, మాధవి, కీర్తి పాల్గొన్నారు.

ధ్వంసమైన గుడిలోని విగ్రహం

ఎల్లమ్మగుడిలో విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని ఆకేపాడు క్రాస్ రోడ్డు వద్ద వెలసిన ఎల్లమ్మ గుడిలోని అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లగా గుడిలోని ఎల్లమ్మ రాతి విగ్రహాన్ని ముక్కలుగా చేసి పక్కనపడేసి వెళ్లారని, పోలీసులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మల్లయ్య కొండకు పంచలోహ త్రిశూలం వితరణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మల్లయ్య కొండపై వెలసినశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి తంబళ్లపల్లె రిటైర్డ్ టీచర్ అరుణకుమారి, ప్రభాకర్‌రావు దంపతులు పంచలోహ త్రిశూలాన్ని వితరణగా ఇచ్చారు. సుమారు తొమ్మిది వేల రూపాయలు విలువచేసే ఈ పంచలోహ త్రిశూలాన్ని పురోహితులు, మల్లయ్య దేవరలు శారదయ్య, భద్రయ్య, చిన్న మల్లయ్యలు కళాకారులు గందరవ్వరెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మల్లయ్య కొండకు వెళ్లి త్రిశూలాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి, ఇఒ రమణ, ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డిలకు అందించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతో మొక్కలు తీర్చుకున్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

త్రిశూలాన్ని తీసుకెళుతున్న ప్రభాకర్‌రావు

టీకాలతో ప్రాణాంతక వ్యాధులు దూరం : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

పిల్లలకు టీకాలు వేయడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి దూరంగా ఉండేందుకు వీలవుతుందని కలెక్టర్ గిరీష అన్నారు. జిల్లాలో మంగళవారం నుంచి ఈ నెల 16 వరకు చేపట్టిన రెండవ దశ ఇమ్యునైజేషన్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జెసి, వైద్యాధికారులతో కలిసి ఇమ్యునైజేషన్ టీకా ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడడానికి టీకాలు దోహదం చేస్తాయన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే ఈ ఉచిత టీకాల కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో ప్రతి ఒక్క పిల్లవాడికి అన్ని వ్యాధి నిరోధక టీకాలు అందేలా జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, డిసిహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి, వైద్యాధికారులు

With Best Complements From

N.Muni Gopala Krishna
M.A.,B.Ed.,D.A.Ed., D.L.S.G.
Madanapalle Unit President
Annamaiah Dist. President, AP State Vice President.
A.P.State Development Committee Vice Chairman
AISSCON Central Committee Member,
Urban Mobilization Committee Vice Chairman.
Cell: 9849557974.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.
నారాయణస్వామిరెడ్డి
మండల అభివృద్ధి అధికారి,
రామసముద్రం, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
BABA DEVOTIES
B.Kothakota

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
తహాశీల్దార్ వారి కార్యాలయము
ములకలచెరువు, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు.
కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి
ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్,
4వ సచివాలయ కన్వీనర్,
బి.కొత్తకోట, అన్నమయ్య జిల్లా.